మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :361 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 31-05-2025 పేజీలు :8 వెల : 3 రూ

## పాకిస్థాన్‌తో యుద్ధంపై వెనక్కు తగ్గారు



హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీసరైన రీతిలో యుద్ధం చేయలేక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రలోభానికి గురై వెనకడుగు వేశారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌పై భారతదేశం చేసిన యుద్ధం తీరు తెన్నుల గురించి తెలియాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఇందిరా గాంధీ హయాంలో జరిగిన యుద్ధం..మోదీ హయాంలో జరిగిన యుద్ధాన్ని పోలుస్తూ ఇందిరాగాంధీ హయాంలోని 90 వేల మంది సైనికులు ముక్కుకు నెలకి రాశారని షాకింగ్ కామెంట్స్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. ఇవాళ(శుక్రవారం) గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు. బీజేపీ నేతలు రాహుల్‌గాంధీపై అవాకులు చెవాకులు పెళుతున్నారు.. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. సైనికులకు బాసటగా రాహుల్‌గాంధీ నిలిస్తే విమర్శలు చేయడం బీజేపీ నేతల దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. భారతదేశ ప్రజలు అడుగుతున్నారు.. పాకిస్థాన్‌పై యుద్ధంలో సాధించింది ఏమిటి.. కోల్పోయింది ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అపర ఖాళీ మాత ఇందిరాగాంధీ అని వాజ్‌పాయ్ కొనియాడిన విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తెలవకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇందిరా గాంధీ హయాంలో వందల సర్జికల్ స్ట్రైక్స్ జరిగాయని గుర్తుచేశారు. సైనిక రహస్యాలను రాజకీయ స్వార్థం కోసం బీజేపీ వాడుకొని లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు మహేష్ కుమార్ గౌడ్.



## ఆపరేషన్ సంధూర్ అంశంపై సీఎం రేవంత్ పై
# కిషన్ రెడ్డి స్ట్రాంగ్ రియాక్షన్

ఆపరేషన్ సింధూర్.. ఎందుకీ సీక్రెట్స్ అంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ యుద్ధానికి దారితీశాయి. పాకిస్తాన్‌తో యుద్ధంపై కొన్ని విషయాలను కేంద్రం దాచిపెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దేశ ప్రజలకు అర్థమయ్యేలా అన్నీ బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యుద్ధం విరమించి ప్రజల ఆత్మగౌరవం తాకట్టుపెట్టారని.. యుద్ధం అంటే పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వడం కాదని బీజేపీపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే ఆయనకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది తెలంగాణ భారతీయ జనతా పార్టీ.

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా మండిపడుతోంది. రఫెల్ జెట్ల గురించి పాకిస్తానే మాట్లాడటం లేదు. కాంగ్రెస్ మాత్రం దురుద్దేశంతో వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలను 23 నిమిషాల్లోనే ధ్వంసం చేసింది. దీనిని పాకిస్తాన్ ప్రధాని, పాక్ సైన్యం ధృవీకరించాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. భారతదేశం వీడియో ప్రూఫ్‌తో ప్రపంచవ్యాప్తంగా దాడిని ప్రదర్శించింది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. వాణిజ్యాన్ని నిలిపివేసింది. పాకిస్తాన్‌ను దౌత్యపరంగా మూలన పెట్టింది. దేశం ఐక్యంగా నిలబడి ఉండగా, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అబద్ధాలను వ్యాప్తి చేసి మన సాయుధ దళాల విజయాన్ని ప్రశ్నించారని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

పహల్గాం ఉగ్రదాడికి బుద్ధి చెప్తూ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది భారత్. దాయాదిపై విజయానికి గుర్తుగా అంతర్జాతీయంగా కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. అయితే ఈ విషయంలో బీజేపీ తీరుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. గురువారం నిర్వహించిన జై హింద్ ర్యాలీలో బీజేపీపై విరుచుకుపడ్డారు. ఆపరేషన్ సింధూర్ విషయంలో వాస్తవాలు చెప్పడం లేదంటూ ఆరోపించారు. మన సైనికుల పోరాటంతో పాటు దేశాన్ని అవమానించే విధంగా రేవంత్ మాటలు ఉన్నాయని కేంద్ర కిషన్ రెడ్డి తప్పుబట్టారు.

సైనికులకు సెల్యూట్ చేయడానికి బదులుగా, ఎన్ని రాఫెల్‌లను కాల్చివేశారని అడగడం సిగ్గుచేటు అన్నారు. ఇది భారత సైన్యం నైతికతను దెబ్బతీస్తుందన్న కిషన్ రెడ్డి. వారి అజ్ఞానాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. ఢిల్లీ నుండి రాహుల్ చెప్పిన మాటలను రేవంత్ కాపీ చేస్తున్నాడన్న కిషన్ రెడ్డి, జాతీయ భద్రతను రాజకీయ అపహాస్యం చేస్తుందన్నారు. కాంగ్రెస్ నేత కుళ్లు రాజకీయాలు భారతదేశ దౌత్య లాభాలను, జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తాయన్నారు. మేము చప్పట్లు అడగమని, భారతదేశం విజయాల గురించి ఏడవడం ఆపండి అంటూ కిషన్ రెడ్డి హితబోధ పలికారు.

2లో

## కవిత ఎపిసోడ్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. ఇవాళ(శుక్రవారం) గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.




## వాస్తవాల ప్రాతిపదికన పథకాలు తీసుకొస్తాం: మంత్రి సీతక్క



హైదరాబాద్, మే 30: తెలంగాణలో విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, నేర్చుకునే సామర్థ్యం, పని, కుటుంబ పరిస్థితులపై సెస్ సర్వే చేయడం అభినందనీయమని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈరోజు (శనివారం) బేగంపేటలోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ ప్రాంగణంలో యంగ్ లైవ్స్ రౌండ్ – 7 సర్వే నివేదికను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. సర్వే నివేదికలు విధాన రూపకల్పనలో ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనాల వల్ల ప్రభుత్వ విధానాల్లో ఏవైనా లోటు పాట్లు ఉంటే సవరించుకోవచ్చని చెప్పారు. తెలంగాణలో విద్య, వైద్యం, పౌష్టికాహారం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పాఠశాలల్లో

2లో

## బీఆర్ఎస్ నిఘా నీడలో కవిత పర్యటన



మంచిర్యాల, మే 30: జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటనపై బీఆర్ఎస్ అధిష్టానం పూర్తిస్థాయిలో నిఘా పెట్టింది. పార్టీకి సంబంధించి నేతలు ఎవరెవరు వెళ్తున్నారనే దానిపై ఆరా తీసింది. సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశించింది. న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీకి సంబంధించి నాయకులు ఎవరూ కూడా కవిత పర్యటనకు హాజరుకాకుండా ఆమెకు పెద్ద షాకిచ్చారు. కవిత టీజీబీకే అధ్యక్ష హోదాలో ఉన్న సమయంలో ఆమె వెంట తిరిగిన వందలాది మంది కార్మిక నేతలు, బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా కవిత పర్యటనవైపు కన్నెత్తి చూడని పరిస్థితి. మర్యాదపూర్వంగానూ నేతలు మొహం చూపలేదు. కేవలం దాసరి ఉష మాత్రమే కాసేపు వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కవిత పర్యటనకు దూరంగా ఉన్నారు. కేవలం జాగృతి కార్యకర్తలతో కలిసి మాత్రమే జిల్లాలో ఎమ్మెల్సీ పర్యటించారు. దీన్ని బట్టి బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళితే ఆమె వెంట ఎవరూ వెళ్లరన్న సంకేతం వెలువడినట్లైంది.

## కేసీఆర్ ఆ ఆధారాలు బయటపెట్టు.. కిషన్‌రెడ్డి మాస్ సవాల్

ఢిల్లీ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతుందంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇది డాడీ, డాటర్ సమస్య.. సిస్టర్, బ్రదర్ సమస్య.. ఇది ఒక కుటుంబ సమస్య అని

2లో



## కమల్ థగ్ లైఫ్ సినిమాపై నిషేధం..

బెంగళూరు: ప్రముఖ నటుడు కమల్ హాసన్ థగ్ లైఫ్ చిత్రం విడుదలపై కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. కర్ణాటకలో సినిమా విడుదలపై నిషేధం విధిస్తున్నట్లు శుక్రవారం నాడు ప్రకటించింది. తమిళం నుంచి కన్నడం పుట్టిందంటూ గత వారం చెన్నైలో జరిగిన ఆడియో ఫంక్షన్‌లో కమల్ వ్యాఖ్యానించడంపై కన్నడ సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణ చెప్పాలంటూ నిరసనలు వెల్లువెత్తాయి.

NH paper 31-05-25 (4).pmd 1 5/31/2025, 2:29 AM

# సంపాదకీయం

నాకు ప్రపంచ జ్ఞానం వచ్చినప్పటి నుంచీ అమెరికా పట్ల పరస్పర విరుద్ధ భావాలు ఉండేవి. అమెరికా సాహితీవేత్తలు కొంతమందిని (ఎర్నెస్ట్ హెమింగ్వే నాకు ప్రత్యేకంగా ఇష్టం) అభిమానించే వాణ్ణి. బాబ్ డిలాన్, మిస్సిస్సిపి జాన్ హర్ట్ సంగీతాన్ని గౌరవించేవాణ్ణి. ఇదలావుంచితే 1971 యుద్ధంలో రిచర్డ్ నిక్సన్, హెన్రీ కిస్సింజర్ భారత్, బంగ్లాదేశ్‌లకు వ్యతిరేకంగా పాకిస్థాన్‌ను ఎంతగా సమర్థించారో నాకు ఇప్పటికీ బాగా గుర్తు ఉన్నది. 1980లో ఉన్నత విద్యాభ్యాసానికి కలకత్తా వెళ్లాను. అప్పటికి అమెరికా విషయంలో నా పరస్పర విరుద్ధ మనోభావాలు పూర్తిగా విరోధపూరితమయ్యాయి. మార్క్సిస్టు మేధావులు అయిన నా ఉపాధ్యాయుల ప్రభావంలో నేను అమెరికాకు పూర్తిగా వ్యతిరేకినైపోయాను. అమెరికన్ల దుందుడుకుతనం, రోత కలిగించే వ్యాపార స్వభావం, లాటిన్ అమెరికా, ఆగ్నేయాసియాలో వారి సామ్రాజ్యవాద దుర్మార్గాలు నాకు ఏవగింపు కలిగించేవి. ఈ అసహ్యం నా వ్యక్తిగత చర్చల్లోనూ, బహిరంగ సంభాషణల్లోనూ తరచూ వ్యక్తమవుతుండేది. నాకుగా నేను అయితే అమెరికా వెళ్లి ఉండేవాణ్ణి కాను. అయితే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ పట్టభద్రురాలు అయిన నా భార్య సుజాతకు 1985లో యేల్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ డిగ్రీ చేసేందుకు ఉపకార వేతనం లభించింది. ఆ విద్యావతి ఉన్నత విద్యాభ్యాసానికి అభ్యంతరం చెప్పలేనుకదా. అందునా యేల్ విశ్వవిద్యాలయ గ్రాఫిక్ డిజైన్ విభాగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా పేరు పొందింది. అదృష్టవశాత్తు చరిత్ర విదుషీమణి ఉమాదాస్ గుప్తా నాకు పరిచయమయ్యారు. ఆమె అప్పుడు భారత్‌లోని యునైటెడ్ స్టేట్స్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఉన్నత స్థాయి బాధ్యతల్లో ఉన్నారు. ఉమాజీ సలహా, సహకారంతో యేల్ స్కూల్ ఆఫ్ ఫారెస్టరీ అండ్ ఎన్విరాన్‌మెంట్‌లో విజిటింగ్ లెక్చరర్‌షిప్‌కు దరఖాస్తు చేశాను. ఆశ్చర్యకరంగా నా అభీష్టం నెరవేరింది. 2 జనవరి 1986న నేను యేల్‌కు చేరాను.దరిమిలా ఏడాదిన్నరపాటు నా విద్యార్థులకు బోధించడం ద్వారాను, వారి నుంచి నేర్చుకోవడం ద్వారాను నా మేధో నైశిత్యాన్ని పెంపొందించుకున్నాను, నా పరిశోధనాసక్తులను విస్తృతపరుచుకున్నాను. ఆనాడు నేను అమెరికా వెళ్లినందుకు నేను చాలా ఆనందపడుతున్నాను. అప్పటికే నేను పిహెచ్.డి పూర్తి చేసినందున నాకు సునిశ్చితమైన మేధో విశ్వాసాలు ఉండేవి. అమెరికాలో విద్యాభ్యాసానికి వచ్చిన యువ భారతీయ చరిత్రకారులు ఆనాటి విద్యాప్రపంచంలో ప్రచలితంగా ఉన్న సంప్రదాయాలను మాత్రమే అనుసరించడం నన్ను కించిత్ చకితుడిని చేసింది. పాలస్తీనియన్ మేధావి ఎడ్వర్డ్ సయీద్ '%వాతీఙవత్ఖశ్రీఙంఎ%', వలసవాదానంతర, సాంస్కృతిక అధ్యయనాలు అమిత ఉత్సుకతను కలిగిస్తున్న కాలమది. వాటిపట్ల ఆసక్తి చూపేవారికి ఎనలేని ప్రోత్సాహమూ లభిస్తున్న రోజులవి. నాకు ఆసక్తి ఉన్న, శిక్షణ పొందిన చరిత్ర, సామాజిక మానవ శాస్త్రంలో అనుభావిక పరిశోధనకు ఆలంబ న, మద్దతు కొరవడిన విద్యావాతావరణమది. విద్యా భ్యాసానికి, బోధనకు అమెరికాకు వచ్చిన నా తరం భారతీయులు చాలావరకు జీవితోన్నతిని సాధించేం దుకునేందుకు వచ్చినవారే. మా మేధో ఆసక్తులు, ప్రవృత్తులు భిన్నమైనవి కావడమే అందుకు కారణం. నాకు విశేష ఆసక్తి ఉన్న రెండు అంశాల%-% పర్యావరణం, సామాజిక నిరసనోద్యమాలు%-% లో విశేష కృషి చేసిన విద్వత్‌పరులే నన్ను ఎక్కువగా ఆకట్టుకునేవారు. వారు కృషి చేసిన సంస్కృతులు, సందర్భాలు నా సొంత వాటికి పూర్తిగా భిన్నమైన ప్పటికీ వారి నుంచి స్ఫూర్తి పొందాను, నేర్చుకు న్నాను. యేల్ విశ్వవిద్యాలయంలో పర్యావ రణ సామాజిక శాస్త్రవేత్త పర్యావరణ చరిత్రకారుడు పర్యావరణ మానవ శాస్త్రవేత్త లతో పలుమార్లు సుదీర్ఘ సంభాషణలు జరిపాను. మరో విద్వజ్ఞుడు 'తో తరచు సంవాదాలు జరుపుతుం దేవాణ్ణి. ఆయన అప్పుడే ప్రచురించిన ఆయన గ్రంథాలలో కెల్లా ఉత్తమమైనది అని నేను భావిస్తాను. యేల్‌కు వెలుపల రట్జెర్స్ విశ్వవిద్యాల యంలో తులనాత్మక అధ్యయనాల ప్రముఖుడు తోను, బెర్కెలీలోని సామాజిక శాస్త్రవేత్త తోను, బ్రాండె యి స్‌లో ప్రొఫెసర్‌గా ఉన్న అమెరికన్ పర్యావరణ చరిత్ర పథనిర్దేశకుడు తోను సంబంధాలు నెరిపాను.

## ఆపరేషన్ సింధూర్ అంశంపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు.. కిషన్ రెడ్డి స్ట్రాంగ్ రియాక్షన్

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకున్నారనే వాదనలు హాస్యాస్పదంగా ఉన్నాయన్న కేంద్ర మంత్రి, 1971 తర్వాత కాంగ్రెస్‌కు అవకాశం లభించింది. కానీ ఇప్పటికీ విఫలమైందన్నారు. 1971 యుద్ధం తర్వాత కాంగ్రెస్ 93,000 మంది పాకిస్తానీ యుద్ధ ఖైదీలను విడుదల చేసింది. కానీ పీవోకేను తిరిగి స్వాధీనం చేసుకోలేకపోయిందని విమర్శించారు. సర్జికల్ స్ట్రైక్స్ నుండి వైమానిక దాడుల వరకు ఆపరేషన్ సిందూర్ వరకు, మోదీ ఏ కాంగ్రెస్ పాలనలోనూ లేని దృఢ సంకల్పాన్ని ప్రదర్శించారని కిషన్ రెడ్డి వెల్లడించారు. యుపిఎ పాలనలో, ఉగ్రవాదం అదుపు లేకుండా పోయిందన్న కిషన్ రెడ్డి, మోదీ పాలనలో, సైన్యానికి ప్రతీకారం తీర్చుకునే అధికారం లభించిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులను అవమానిస్తోందన్నారు కిషన్ రెడ్డి. రేవంత్‌కు రాహుల్ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం సరికాదన్నారు. గతంలో అంజయ్యను రాజీవ్ గాంధీ అవమానించారన్నారు. రాహుల్ గాంధీని కలవడానికి రేవంత్ రెడ్డి 3 రోజులు వేచి ఉన్నాడని గుర్తు చేశారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పతనం ఖాయమన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కఠిన వైఖరి కారణంగా పాకిస్తాన్ ప్రపంచ బిచ్చగాడిగా దిగజారిందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత, కాశ్మీరీలు రికార్డు సంఖ్యలో ఓటు వేసి, భారత ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తున్నారని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. రాహుల్ గాంధీ అగ్నివీర్, డిజిటల్ ఇండియాను ఎగతాళి చేశారని, ఆ రెండూ ఇప్పుడు రక్షణ, ఫిన్‌టెక్‌లో ప్రపంచానికే రోల్ మోడల్‌గా నిలిచాయని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా, యుద్ధంలో ఏం జరిగిందో చెప్పడం లేదు. కానీ తిరంగా ర్యాలీతో రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ ప్రయత్నిస్తోందనేది కాంగ్రెస్ వాదన. అయితే తిరంగా ర్యాలీ అనేది రాజకీయ కార్యక్రమం కాదు. అది దేశానికి సంబంధించిన అంశమంటోంది బీజేపీ.

## వాస్తవాల ప్రాతిపదికన పథకాలు తీసుకొస్తాం: మంత్రి సీతక్క

ప్రభుత్వ హాస్టల్లలో మెరుగైన విద్యతో పాటు, మెరుగైన భోజన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. సరైన పౌష్టికాహారం లేకపోతే విద్యార్థులు విద్య మీద దృష్టి సారించలేకపోతున్నారని అన్నారు. ఒక ఆదివాసి బిడ్డగా తనకు ఆకలి బాధ తెలుసన్నారు. అందుకే ఎక్కడ ఫుడ్ గ్యాప్స్ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## కమల్ థగ్ లైఫ్ సినిమాపై నిషేధం..

అయితే, ఇందుకు కమల్ నిరాకరించారు. తన వ్యాఖ్యల్లో తప్పు ఉంటే క్షమాపణ చెప్పేవాడనంటూ ఆయన స్పందించడంతో కేఎఫ్‌సీసీ తాజా నిర్ణయం తీసుకుంది. దీనిపై కేఎఫ్‌సీసీ ప్రతినిధి సా.రా.గోవిందు మీడియాతో మాట్లాడుతూ.. కమల్ తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పేంత వరకూ సినిమా విడుదలను నిలిపివేయాలని కర్ణాటక రక్షణ వేదిక, ఇతర కన్నడ సంస్థలు గట్టిపట్టుతో ఉన్నాయని, దీంతో సినిమా విడుదలపై నిషేధం విధించాలని నిర్ణయించామని చెప్పారు. కమల్ ఇంతవరకూ తన మాటల్లో ఎక్కడా సారీ చెప్పలేదని, దీంతో కన్నడ రక్ష వేదక, ఇతర కన్నడ సంస్థలు చేస్తున్న డిమాండ్‌కు తాము కట్టుబడి ఉ ంటామని చెప్పారు.

## కేసీఆర్ ఆ ఆధారాలు బయటపెట్టు.. కిషన్‌రెడ్డి మాస్ సవాల్

విమర్శించారు. ఆస్తులు, పదవుల పంచాయితీ ఇదని.. వాళ్ల డ్రామాలో తాము భాగస్వామ్యం కాబోమని స్పష్టం చేశారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిగాయో... మాజీ సీఎం కేసీఆర్ ఆ ఆధారాలను బయట పెట్టాలని సవాల్ చేశారు. ఇది తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని అన్నారు. కవిత ఎపిసోడ్‌పై బీజేపీ నేతలు స్పందించవద్దని కిషన్‌రెడ్డి ఆదేశించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను భారత ఆర్మీ నేలమట్టం చేసిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన 28 నిమిషాల్లోనే.. కీలక ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసిందని వివరించారు. ఎంతమంది ఉగ్రవాదులు చనిపోయారని.. రాహుల్‌గాంధీ అడిగి ఉంటే సంతోషపడేవాళ్లమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించిన సున్నిత అంశాలపై.. మాట్లాడే విషయంలో రాహుల్‌గాంధీకి మెచ్యూరిటీ లేదని మండిపడ్డారు. భారతసైన్యం ధైర్య, సాహసాలను అనుమానించేలా.. రాహుల్‌గాంధీతో సహా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. సైన్యం పరాక్రమాన్ని బూడిదలో పోసిన పన్నీరు మాదిరిగా.. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సైనికులను అవమానించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజలకు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :** 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో నివసించే బాలకృష్ణమ్మ(41) రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. జి.రవి, యాదగిరి, రాజుగౌడ్, భీమయ్య, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపుల వల్ల అమాయకుడు బలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరబండ డివిజన్ బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్దార్ కాంగ్రెస్ కార్పొరేటర్ వేధింపులు వల్ల ఆత్మహత్య చేసుకోవడం ఎంతో కలచివేసిందని గత కొన్ని నెలలుగా సర్దార్ ని పలు రకాలుగా వేధిస్తున్నారని 15 రోజుల క్రితం సర్దార్ ఇంటిని సైతం కూల్చి వేయించారు అని అన్ని వైపుల నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నర ఏళ్ల వయసున్న పిల్లలు ,భార్య అనాధలు అయ్యారని ఇలా అమాయక ప్రజలను వేధిస్తూ రాక్షసుల్లా పీడిస్తున్న ఇలాంటి నాయకులను క్షమించరాదని. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని. ప్రజలు కూడా వీరి అరాచకాలను గమనిస్తున్నారని తొందరలోనే ఇటువంటి నాయకులకు ముగింపు పలికే రోజు వస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో పది సంవత్సరాలు అధికారా లు అనుభవించి కాంగ్రెస్కు వెళ్ళిన నాయకులే ఈ అరాచకాలు చేస్తున్నారనీ పిసిసి అధ్యక్షుడు గమనించాలి అని అన్నారు..

కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న, మధ్య తరగతి కుటుంబాలు ఇల్లు కట్టుకుంటే స్వాగతించాంఅని ప్రతి సోమవారం ప్రజావాణిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డింగ్ లపై పిర్యాదులు చేయడం బెదిరించి నిర్మాణదారుల వద్ద డబ్బులు దండుకోవడం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి అని ఎద్దేవా చేసారు.శేరిలింగంపల్లిలోని అయ్యప్ప సొసైటీలో ఎలాంటి పర్మిషన్లు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే ఎందుకు కూల్చివేతలు చేపట్టలేదు అని బిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్దార్ మృతికి కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాలి అని అన్నారు అలగే ఫతేనగర్ బ్రిడ్జి కోసం నాటి మంత్రి కేటీఆర్ నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం పోవడం వల్లే మొన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫతే నగర్ బ్రిడ్జి మరియు అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని.. లేని ఎడల బ్రిడ్జి వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు.ప్రజల పక్షాన పోరాడతాము అని తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపి నగర్ కాలనీ చెందిన పుట్ట శంకుతల కు ఎమ్మెల్యే గాంధీ వివేకానంద నగర్ లోని తన కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఎల్ఓసీ,సీఎంఆర్ఎఫ్ సంబదించిన రూ. 2,50,000/- వేలు విలువ గల చెక్కును కుటుంబ సబ్యులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని, నిరుపేదలకు అండగా ఉంటూ కార్పొరేట్ వైద్యం కోసం చెక్కులను మంజూరు చేసి వారికి భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, రాజు నాయక్, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీకృష్ణ సీడ్స్ ఫెర్టిలైజర్స్ షాపును ప్రారంభించిన మండల వ్యవసాయ అధికారి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన తోటకూరి కిష్టయ్య శ్రీకృష్ణ సీడ్స్ ఫర్టిలైజర్స్ లయన్స్ క్లబ్ ఎదురుగా శ్రీకృష్ణ సీడ్స్ ఫర్టిలైజర్స్ షాపును నూతనంగా ఏర్పాటు చేశారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఎంఏఓ దివ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తీగల దయాకర్ గౌడ్, లోడంగి వెంకటేశ్వర్లు, గొడిశాల మల్లేష్,ఈ దునూరి నరసింహారెడ్డి, ప్రకాష్, తోటకూరి దశరథ, కారు పోతుల శీను, రెడ్డి రాజుల అబ్బ సాయిలు, హనుమంతు, రైతులు,తదితరులు, పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి -ఏవో కృష్ణ కాంత్




**నాగారం నమస్తే హైదరాబాద్: (మే 30)** పచ్చి రొట్టె జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ నాగారం మండలానికి 18 క్వింటాళ్ల పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని,30 కిలోల విత్తనాల బస్తా పూర్తి ధర రూ.4275/- కాగా రాయితీపై రూ.2138/-(రైతు చెల్లించాల్సిన ధర) రూపాయలకి రైతులకు అందించాలని నిర్ణయించబడినదని తెలిపారు . ఒక బస్తా విత్తనం సుమారు 2.5 ఎకరాల వరకు పచ్చిరొట్టగా వేసుకోవడానికి సరిపోతుందనితెలిపారు. ఈ విత్తనాలను కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదార్ పాస్ బుక్‌తో కలిపి మండల కేంద్రంలోని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఇఓ) కి సమర్పించాలని అన్నారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విత్తనాలను పొందుకోవాలని తెలియచేశారు.

## కాంగ్రెస్ అధిష్ఠానం సంచలన నిర్ణయం..

తెలంగాణ కాంగ్రెస్‌లో ఐదు కమిటీలను కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసింది. 22మందితో రాజకీయ వ్యవహారాల కమిటీ, 15 మందితో సలహా కమిటీ, ఏడుగురితో డీలిమిటేషన్ కమిటీ, 16 మందితో సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీ, ఆరుగురితో క్రమశిక్షణా చర్యల కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణకు మొదటిసారి అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసింది అధిష్టానం. ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డితో పాటు వీహెచ్, జానారెడ్డి, కె.కేశవరావు, మధుయాష్కీ గౌడ్ సహా మరికొందరినీ ఈ కమిటీలో చేర్చింది.ఇక రాజకీయ వ్యవహారాల కమిటీలో మీనాక్షి నటరాజన్, మహేశ్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క సహా మరికొందరు నేతలున్నారు.


చల్లా వంశీచంద్ రెడ్డి ఛైర్మన్ గా ఏడుగురితో డీలిమిటేషన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఆది శ్రీనివాస్ ఉన్నారు. అదే విధంగా పి.వినయ్ కుమార్ సారథ్యంలో 16 మందితో సంవిధాన్ బచావో కమిటీని నియమించారు. అందులో సభ్యులుగా అద్దంకి దయాకర్, బాలూనాయక్ సహా మరికొందరు నేతలున్నారు. ఇక ఆరుగురు సభ్యులతో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ఛైర్మన్ గా మల్లురవి వ్యవహరిస్తారు.మొత్తంగా%ౌ% ఈ ఐదు కమిటీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్లు, కార్యదర్శుల జాబితాను కూడా ప్రకటించాలని ఏఐసీసీ భావించింది. అయితే ఇవాళ రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్తుండటం%ౌ% మరోసారి ముఖ్య నేతలతో చర్చల అనంతరం ఆ లిస్ట్ కూడా రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ శ్రేణుల్లో గందరగోళం..

అయితే.. కార్యవర్గం ప్రకటన లేకుండా %ూాజ%, అడ్వైజరీ కమిటీ.. డీలిమిటేషన్ కమిటీకే పరిమితం చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## దళిత ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### నాగారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్



**నాగారం నమస్తే హైదరాబాద్: (మే 30)** మంత్రివర్గ విస్తరణలో భాగంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కు మంత్రి పదవి ఇవ్వాలని నాగారం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ అన్నారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుంచి ఏ ఎమ్మెల్యేకు రాని అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిచి సంవత్సర కాలంలోనే పద్నాలుగు వందల కోట్ల నిధులు తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్న నాయకుడని, నిత్యం ప్రజలతో ఉంటూ సమస్యల పరిష్కరిస్తూ అన్నా అంటే నేనున్నా అని అండగా నిలబడి కాంగ్రెస్ కార్యకర్తలకు ధైర్యం చెబుతూ పార్టీని ముందుకు నడిపిస్తున్న నాయకుడు మందుల సామేలని, మాదిగ సామాజిక వర్గం నుంచి మందుల సామేలుకు మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గం అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని అందుకొరకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఇది రానున్న రోజుల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకుగా మారుతుందని, మండల సామెల్ నేతృత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు.

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు మంత్రి పదవి ఇవ్వాలి

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండె అంజయ్య




**నాగారం నమస్తే హైదరాబాద్: (మే 30)** తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల నాయకుడు దళిత ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండె అంజయ్య కోరారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఎవరికి రానంత 52 వేల మెజారిటీతో గెలుపొంది ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డికి 72 వేల మెజారిటీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటికె పద్నాలుగు వందల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయించడం, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం,వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, సీసీ రోడ్ల నిర్మాణం లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని,ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో దళితులకు న్యాయం జరగాలంటే నిరంతరంగా అభివృద్ధి కోసం పాటుపడే ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రి పదవి ఇవ్వడంలో న్యాయం ఉందని, తమ కోరిక న్యాయమైనదని సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రి పదవి ఇవ్వడం వలన మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసినట్లు అవుతుందని,తుంగతుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : నేడు 31** శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ వేడుకలను శేరిలింగంపల్లి జర్నలిస్టులందరం భారీగా తరలివెళ్లి విజయవంతం చేద్దాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు గా మనం ఉద్యమంలో ముందున్నాం. తెలంగాణ జర్నలిస్టు ఫోరం టీజేఎఫ్ వేదికగా 'తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు' అనే నినాదంతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కదం తొక్కాము. తెలంగాణ రాష్ట్ర సాధనలో మనం ఉండటం మన తరం జర్నలిస్ట్ ల అదృష్టం. అందుకే టీజేఎఫ్ ను స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో రజతోత్సవ సంబురాలు జరుపుకోవాలని మన నాయకత్వం నిర్ణయం తీసుకుంది. శనివారం నగరంలోని నెక్లెస్ రోడ్ జలవిహార్ లో నిర్వహించనున్న టిజెఎఫ్ రజతోత్సవ వేడుకలకు మనమందరం తరలి వెళ్ళి మన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సంబరాలు చేసుకుందాం.శేరిలింగంపల్లి జర్నలిస్ట్ లందరం ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేద్దాం.




## జోనల్ కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ బోర?డే ను శుక్రవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది అని ,పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, వర్షాలకు గుంతలు పడితే పూడ్చలేని పరిస్థితి నెలకొందని , రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.దీని పై జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ వెంట కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ లు ఉన్నారు.

## ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిఎస్ఎన్ఎల్ జిఎం కిశోర్



నమస్తే హైదరాబాద్ : నగరములోని మాగుంట కార్యాలయం లో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి బి ఎస్ ఎన్ ఎల్ జి ఎం కిషోర్ , అల్లూరి శ్రీనివాసరావు , రాంబాబు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలనుతెలియజేశారు..

## రమాదేవి పార్థివ దేహానికి నివాళులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : మండలం లోని చేవూరు గ్రామానికి రిటైర్డ్ విఆర్ఓ నూతలపాటి వెంకటేశ్వర్లు భార్య రమాదేవి మరణించారు. ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు రమాదేవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పొట్టేళ్ల మురళి, కావలి ఏసుదాసు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కిషోరి కాసం సమ్మర్ క్యాంప్

నమస్తే హైదరాబాద్ : పాకూరీ మాల్యాద్రి, సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపర్వై జర్ సునీత ఆధ్వర్యంలో మండలంలోని బొంతవారి పాలెం గ్రామంలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్ లో భాగంగా ఈ రోజు 9 విడత సెషన్ లో భాగంగా 11 నుంచి 18 సంవత్సరాలబాల బా లికలకు ఆర్థిక నిర్వహణ గురించి డబ్బు అనేది ఒక సాధనం లక్ష్యంకాదు దానిని తెలివిగా ఉపయోగించిఈ రోజు కొంచెం ఆదా చేయడం వల్ల రేపు చాలా సహాయ పడుతుంది దుర్వినయోగం చేయకుండా జాగ్రత్త వహించడం మంచిది ఖర్చు చేసే ముందు ఆలో చించడం మంచిది ఒక చిన్న ప్రణాళిక పెద్దతేడానుకలిగిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు పిగ్గీ బ్యాంక్ , పొదుపు కూజా ను ప్రా రంభించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎం ఎస్ కె సుమలత, అంగన్వాడి కార్యకర్తలు వెంకటేశ్వరమ్మా, ఆయా శ్రావణి ,గ్రామస్థులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ







నమస్తే హైదరాబాద్ : న్యూ ఢిల్లీ సీఎంభవన్ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా మంద కృష్ణ మాదిగ కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అధికార నివాసంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుని గౌరపూర్వకంగా గౌరవపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పొందిన సందర్భంగా మందకృష్ణ మాదిగ కి చంద్రబాబు నాయుడు అభినందనలను తెలిపారు.

## ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల







నమస్తే హైదరాబాద్ : సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్నారు సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

జూన్ 3న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి సత్తనపల్లి నియోజకవర్గ పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్,జిల్లా, పట్టణ, ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు పట్టిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వచ్చే రోగుల సంఖ్య వారికి అందుతున్న అందుతున్న వైద్య సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో మందుల విభాగాన్ని పరిశీలించి రోగులకు ఇస్తున్న మందులు వివరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సీజన్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్య సదుపాయాలు అందించాలని సిబ్బందికి సూచించారు.

## జెసి గోపాలకృష్ణ రోణాంకిని కలిసిన ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



నమస్తే హైదరాబాద్ : నగరములోని ప్రకాశం భవనంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోణంకి ని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుక్రవారంమర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా లోని పలు సమస్యలు, అభివృద్ధి పనులనుగురించి చర్చించారు.

## ఒకటవ తేదీ నుండి చౌక ధరల డిపో వద్దే రేషన్ తాసిల్దార్ మీసాల

నమస్తే హైదరాబాద్ : : వచ్చేనెల జూన్ ఒకటో తేదీ నుండి చౌక ధరల డిపో వద్దె నిత్యవసర సరుకులు కార్డుదారులకు అందుబాటులో ఉంచామని అమరావతి మండల తాసిల్దార్ మీసాల డానియల్ శుక్రవారం తెలిపారు మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ సరుకులు సిద్ధంగా ఉన్నాయని గతంలో ఇచ్చిన విధంగా రేషన్ డీలర్ల వద్ద నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయని తెలిపారు మండల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తాసిల్దార్ కోరారు



# ఎన్ కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే

## - ప్రజా సంఘాల ఆరోపణ
## - జాండ్రపేటలో సజ్జా వెంకట నాగేశ్వరరావు సంస్మరణ సభ





నమస్తే హైదరాబాద్ :
చీరాల: శుక్రవారం ఉదయం చీరాల మండలం జాండ్రపేట గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణమండపం ప్రాంగణంలో కుటుంబ సభ్యులు, అమరుల బంధుమిత్రుల సంఘం ఆధ్వర్యంలో  వెంకట నాగేశ్వరరావు సంస్మరణ సభ నిర్వహించారు. అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు అంజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాగేశ్వరరావు సోదరుడు సజ్జా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మా సోదరుడు విద్యాభ్యాసం చేస్తూనే రాడికల్ ఉద్యమం పట్ల ఆకర్షితుడై ప్రజల కోసం ఉద్యమంలోకి వెళ్లిపోయాడని, ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసం పోరాడి ప్రాణత్యాగం చేశాడని అందుకు తోబుట్టువులుగా గర్వపడుతున్నామని తెలిపారు.

చీరాల నియోజకవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధి శీలం రవికుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై గొంతెత్తి ప్రశ్నించడమే అర్బన్ నక్సలైట్, మావోయిస్టు అయితే మేము మావోయిస్టు అని చెప్పుకోవడానికి వినపడబోమని నిరంతరం ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా కలం వినిపిస్తామని ఆయన అన్నారు.

బీసీ ఫెడరేషన్ఉం టుకూరి వెంకటేశ్వర్లు,  సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మేకల ప్రసాద్, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం నాయకులు వై. వెంకటేశ్వర్లు, నిర్బంధ వ్యతిరేక పోరాట కమిటీ రవిచంద్ర, ప్రొఫెసర్ కారుమంచి విజయ కుమార్, భారత్ బచావో నవజ్యోతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. సంస్మరణ సభ ఆసాంతం భావోద్వేగాలకు లోనై జరిగిన ప్రసంగాలు సభికులను ఆలోచింపచేసాయి. వందలాది మంది ప్రజలు ఈ సభలో పాల్గొని సజ్జా వెంకట నాగేశ్వరరావుకు ఘన నివాళులర్పించారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్!ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ :  , పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 27 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ .24.56 లక్షల  చెక్కులన ఇంటూరి నాగేశ్వరరావు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిది వరం లాంటిదని,  రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల వైద్య విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాకుండా ఉండేటటువంటి జబ్బులకు వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తున్నారని, ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నందుకు ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని  తెలియజేశారు. సీఎం సహాయం చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఏం ఎల్ ఏ  ఇంటూరినాగేశ్వరరావులకు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేశారు.  ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదేళ్ల వెంకట సుబ్బారావు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సైదారావును అభినందించిన చంద్రబాబు




నమస్తే హైదరాబాద్ :  పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వట్టికూటి సైదారావుని చంద్రబాబు మహానాడులో అభినందించారు సైదారావు మూడు రోజులు మహానాడులోనే గడిపారు ఈ సందర్భంగా సైదారావు తన అభిమాన నాయకుడు చంద్రబాబును కలిసి పెదకూరపాడు నియోజకవర్గ పరిస్థితులు గురించి వివరించారు పార్టీని మరింతగా పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని సైదారావుకు చంద్రబాబు సూచించారు

# సునీల్ కు నివాళి అర్పించిన అర్తిమల్ల



నమస్తే హైదరాబాద్ :  ఎదకూరపాడు మండలం ముసాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి యాక్టివ్ గా పనిచేసిన కార్యకర్త సునీల్ శుక్రవారం గుండె నొప్పితో మరణించగా సునీల్ భౌతికాయానికి నివాళి అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షుడు రమేష్. సునీల్ మట్టి ఖర్చులు నిమిత్తం వారి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం రమేష్ అందించారు గ్రామానికి చెందిన దాసరి రాంబాబు మరొక ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు నివాళులు అర్పించిన వారిలో బెల్లంకొండ గోపాలరావు, వడ్లమూడి అప్పారావు, మద్దినేని సత్యనారాయణ, గల్లా బాబురావు తదితరులు ఉన్నారు



నమస్తే హైదరాబాద్ :  మార్కాపురంలోని గోల్డ్ షాప్ లో మహిళ చేతివాటం...యజమానిని ఏమార్చి చోరీ కి పాల్పడ్డ మహిళ..ఆలస్యంగా సిసి ఫుటేజ్ లో గుర్తించిన షాప్ యజమాని. చోరికి పాల్పడ్డ మహిళలు తర్లుపాడు మండలం బుడ్డపల్లెకు చెందిన వారిగా గుర్తింపు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు....

# మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ ని పరిశీలించిన ఎమ్మార్వో చిరంజీవి

నమస్తే హైదరాబాద్ :
ఆర్టీసీ అధికారులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు పరిశీలన
బస్టాండ్ లో అసంపూర్తిగా ఉన్న టాయిలెట్లు పరిసరాలు చూసి ఆర్టీసీ అధికారులతో అసహనం
తక్షణం ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించిన ఎమ్మార్వో చిరంజీవి.....



# బాపట్ల ప్రజలు జూన్ 1 నుండి రేషన్ దుకాణాల వద్దే బియ్యం,సరుకులు తీసుకోవాలి



నమస్తే హైదరాబాద్ :
దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే బియ్యం,సరుకులు
బాపట్ల తహసీల్దార్ సలీమాలి        బాపట్ల మండలంలోని రేషన్ కార్డుదారులు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల వద్ద సరుకులు తీసుకోవాలని శుక్రవారం తహసీల్దార్ సలీమా తెలిపారు. డీలర్లు రేషన్ కోసం వచ్చే కార్డుదారులను క్యూలో నుంచో పెట్టవద్దని సూచించారు. సరుకులు ఇచ్చిన అనంతరం రసీదులు వెంటనే ఇవ్వాలని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు డీలర్లు ఇంటి వద్దకే వచ్చి సరుకులు ఇస్తారని చెప్పారు.ఇకపై ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి. ఎవరైనా వారం రోజుల లోపల, అంటే 1వ తేదీ నుంచి 15వ తేదీ మధ్య ఎప్పుడైనా వెళ్లి రేషన్ తీసుకోవచ్చు అని తహసీల్దార్ సలీమా తెలిపారు.లి

# వైసీపీ పల్నాడు జిల్లా సెక్రటరీగా భాష




నమస్తే హైదరాబాద్ :  పల్నాడు జిల్లా సత్తనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన షేక్ బాషా పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం నియమించారు ఈ సందర్భంగా సత్తనపల్లి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను వైసిపి నియోజకవర్గ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ నామీద బాధ్యత ఉంచిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాకు ఈ పదవి రావడానికి కారణమైన నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు భాషా అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజుపాలెం మండలం వైసిపి కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, అనుపాలెం సర్పంచ్ బండి కోటి నాగిరెడ్డి , వట్టే శివారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జూన్ 4న "వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి....

## వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున



నమస్తే హైదరాబాద్ : చీరాల: శుక్రవారం చీరాల రామకృష్ణాపురం వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో జూన్ 4 వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమానికి సంబంధించి విలేఖరుల సమావేశం నిర్వహించారు..

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు మెరుగ నాగార్జున, వైఎస్ఆర్సీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు మాట్లాడుతూ లోకేష్ భజన చేసేందుకే తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారం వచ్చాక ప్రజలకు చేసిందేమీ లేదని, సూపర్ శిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఏడాది దాటినప్పటికీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఒక్క హామీ కూడా అమలు చెయ్యకుండా వెన్నుపోటు



పొడిచారని అన్నారు.

కుల మత రాజకీయాలకు అతీతంగా గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించారని నేడు కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సీపీ నాయకులపై కుట్రపూరితంగా కేసులు పెట్టీ వేదిస్తుందని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ వైఎస్ఆర్సీపీ పిలుపు మేరకు వెన్నుపోటు ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా జూన్ 4వ తేదీన మండల తహసీల్దారు,జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని అన్నారు..

ఇప్పటికైనా చంద్రబాబు ప్రజలను వంచించడం మాని ఇచ్చిన హామీలు అమలు చేయాలని వైఎస్ఆర్సీపీ నాయకులను వేధించడం మానుకొని ప్రజా పాలనపై దృష్టి పెట్టాలని హితువు పలికారు..

ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, బొనిగల జై సన్ బాబు,చీమకుర్తి బాలకృష్ణ, బత్తుల అనిల్,వాసిమల్ల వాసు, ఆసాది అంకాల రెడ్డి, కావూరి రమణారెడ్డి,సాదు రాఘవ, మేరీ బాబు, చిన్ని లీల, బొడ్డు సుబ్బారావు, షేక్ కబీర్, పిన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుర్ల సాంబశివరావు, కోడూరి ప్రసాద్ రెడ్డి, కాసాని రాము, తేళ్ల రాంబాబు, ఎన్ రాజకుమార్, కంప అరుణ్ ,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# పుణ్య శ్లోక అహల్య భాయ్ త్రి శతబ్ది ఉత్సవం

నమస్తే హైదరాబాద్ : పుణ్య శ్లోక అహల్య భాయ్ త్రి శతాబ్ది ఉత్సవాన్ని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా శుక్రవారం జరిగి%శీ%ది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన కావలి పట్టణ భాజపా పూర్వ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం యాదవ్ హాజరై అహల్యాబాయి జీవిత విశేషాలను జాతి పునర్నిర్మాణం కోసం ఆమె చేసిన త్యాగాలను వివరించారు. మరుగునపడిన మహనీయుల చరిత్రను వెలుగులోకి తీసుకొని వచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలనుతెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు గుడ్లూరు , కందుకూరు రూరల్ వివి పాలెం మండల అధ్యక్షులు ఇన్నమూరి సుధాకర్ చల్ల వెంకటరాజా కూచిపూడి డేవిడ్ కరుణ సీనియర్ నాయకులు ఉన్నం భాస్కరరావు ఏ మాల్యాద్రి నాయుడు బొర్రా కోటేశ్వరరావు నవ్వులూరి రాజేష్ కవర్తపు మల్లికార్జునరావు ఆర్ఎస్ఎస్ కండ సంఘ చాలక్ తన్నీరు మల్లికార్జునరావు మరియు ఆకురాతి బలరామకృష్ణమూర్తి కవర్తపు మల్లికార్జునరావు మహిళా నాయకురాలు కే సాధన సీనియర్ నాయకులు ఆదారి ఎలమందయ్యా తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా వ్యాప్తంగా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాలతో " సివిల్ రైట్స్ డే " నిర్వహణ

## చట్టాలు, పౌర హక్కుల గురించి గ్రామీణుల్లో అవగాహన



నమస్తే హైదరాబాద్ : అనంతపురం జిల్లాలో ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పోలీసులు " సివిల్ రైట్స్ డే " ( పౌర హక్కుల దినోత్సవం) ను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులతో పాటు రెవెన్యూ, తదితర ప్రభుత్వ విభాగాలు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు. తాజాగా ఏవైనా సమస్యలున్నాయ అంటూ ఆరా తీయడంతో పాటు కొన్నింటికి పరిష్కారం చూపారు.

# 20 మందికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ..



నమస్తే హైదరాబాద్ : నగరములోని మాగుంట కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 27,77,268/- ల విలువగల చెక్కులను 20 సీఎం సహాయ నిధి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# అదిగో చిరుత.. ఇదిగో స్మార్ట్ స్టిక్.

కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తుల రక్షణ కోసం స్మార్ట్ స్టిక్స్ అందుబాటులోకి తెచ్చింది %ుణ%. నడక మార్గం ఇరువైపులా కెమెరా ట్రాప్‌లు, స్టాటిక్ కెమెరాలు, మోషన్ సెన్సార్ కెమెరాలను వినియోగిస్తోంది. వన్యమృగాల బెడదకు చెక్ పెట్టేలా స్మార్ట్ స్టిక్స్ వినియోగిస్తోంది. భక్తులకు రక్షణగా వచ్చే సెక్యూరిటీ సిబ్బంది కోసం ఈ స్మార్ట్ స్టిక్స్ కొనుగోలు చేసింది. స్మార్ట్ స్టిక్స్‌లో ఉండే టార్చ్ అటవీ జంతువుల కదలికలను గుర్తిస్తుంది. అందులో ఉండే అలారం ఆన్ చేస్తే, జంతువులు భయపడి తిరిగి అడవిలోకి వెళ్లిపోతాయంటున్నారు టీటీడీ సిబ్బంది. అడవి జంతువులు మనుషుల సమీపంలోకి వచ్చినప్పుడు స్మార్ట్ స్టిక్‌కు ఉన్న బటన్ నొక్కుతారు టీటీడీ సిబ్బంది. ఇందులోని అలారం మోగితే జంతువులు పరుగులు పెడతాయి. చిరుత లాంటి క్రూర మృగాలు మరీ దగ్గరకు వస్తే, వాటికి షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చే ఫెసిలిటీ కూడా ఈ స్మార్ట్ స్టిక్‌లో ఉంది.అలిపిరి నడక మార్గంలో ఏడో మైలు నుంచి నరసింహస్వామి గుడి వరకు చిరుతల సంచారం ఉంటుంది. గతంలో కూడా అక్కడే చిరుతల దాడులు జరిగాయి. 20 స్మార్ట్ స్టిక్‌లతో ఈ ప్రాంతంలో టీటీడీ సిబ్బంది పహారా కాస్తారు. సాయంత్రం 6 కాగానే,టీటీడీ సిబ్బంది స్మార్ట్ స్టిక్‌లు ధరించి, అలిపిరి మెట్ల మార్గంలో ఏడో మైలు దగ్గరకు చేరుకుంటారు. శ్రీవారి భక్తుల బృందాలకు నరసింహ స్వామి గుడి దాకా తోడు వస్తారు. మూడు బ్యాచ్‌ల భక్తులకు, ప్రతి నిత్యం ఇలా రక్షణ కల్పిస్తారు. మరో 20 స్మార్ట్ స్టిక్‌లను సిబ్బందికి అందుబాటులోకి తేనుంది టీటీడీ.



# రేషన్ షాపులను తనిఖీ చేసిన తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్



నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని గ్రామాల్లో రేషన్ షాపులను తహసీల్దార్. వెంకటేశ్వర్లు నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. నిల్వ ఉన్న స్టాక్ వివరాలను అయన అడిగి తెలుసుకున్నారు. తూకం కాటాలు సరిగా ఉన్నాయా.. లేవా %శ్రీ%అని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్1 నుంచి ప్రజలందరికీ రేషన్ బియ్యం, సరకులను రేషన్ షాపుల ద్వారానే సరఫరా జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి షాపుల వద్ద సరకులు తీసుకోవాలని సూచించారు. ఈ మార్పుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. లబ్ధిదారుల ప్రతి ఒక్కరికి రేషన్ సరుకులు అందేలా చూస్తామని అయన అన్నారు.

# ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ మహాసభ



నమస్తే హైదరాబాద్ : , పట్టణంలోని ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మహాసభ జరుగుతుందని ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు మురళి, ఆనంద్ మోహన్ ఒక సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందే కార్మికుల కష్టాల పరిష్కారం కోసం ఏర్పడి 100 సంవత్సరాలు దాటిన ఆనాడు ఈనాడు భవిష్యత్తులో సైతం కార్మిక పక్షాన అలుపెరగని పోరాటాల ముద్దు పెట్టగా కార్మిక పక్షపాటిక ముందుకు సాగుతుందని అన్నారు. అలాంటి చూసి మహాసభలకు పట్టణంలోని కార్మికులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్మిక లోకానికి పిలుపు ఇచ్చారు.

# రహదారులకు మహర్దశ

మునుగోడు నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా ఉన్న గ్రామీణ ప్రాంత రోడ్డుకు మహర్దశ కలగనుంది. రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మునుగోడు నియోజకవర్గంలో గుంతలు పడి కంకర తేలిన రోడ్లు మరమ్మతులకు నోచుకోనున్నాయి. గ్రామీణ ప్రాంత రోడ్లకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కృషితో రూ.164.85 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు నిధులు మంజూరు కావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలో రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో రహదారులను 3.75 మీటర్ల నుంచి 5.5 మీటర్ల వరకు వెడల్పు పెంచాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సూచనతో మొదటగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 3.75 మీటర్ల నుంచి 5.5 మీటర్ల వరకు వెడల్పు పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మునుగోడు నియోజకవర్గంలోనీ 43 రోడ్లకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సీఆర్ఆర్ 2024-25 నిధుల నుంచి రూ.163.85 లక్షలు మంజూరయ్యాయి. దీంతో టెండర్లు పిలిచి త్వరలో పంచాయతీరాజ్ అధికారులు పనులు ప్రారంభించనున్నారు.

# 2 లక్షల నకిలీ ఇంజన్ ఆయిల్ మరియు 14 లక్షల విలువ గల టొయోటా కారు సీజ్

## సూర్యాపేట జిల్లా సీసీస్ మరియు కోదాడ రూరల్ పోలీస్ కోదాడ రూరల్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు




**నమస్తే హైదరాబాద్ :** ఆయిల్ కంపెనీలో పని చేసిన అనుభవంతో సొంతంగా నకిలీ వ్యాపారం మొదలు పెట్టిన నిందితుడు.
ఇలాంటి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరంగా కటిన చర్యలు తప్పవు.
.శ్రీ నరసింహ ఐపీస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.
ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూర్యపేట డివిజన్ డిఎస్పి ప్రసన్న కుమార్, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, సీసీస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, కోదాడ రూరల్ ఎస్సై అనిల్, సీసీస్ సిబ్బంది ఉన్నారు.
జిల్లా పోలీసు కార్యలయం నందు నిర్వహించిన మీడియా సమావేశం నందు కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ గారు.
కేసు వివరాలు.
ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ చెందిన కాకాని నాగ వేంకటేశ్వర రావు వయస్సు : 48 సం.లు, వృత్తి: వ్యాపారం, ఓల్డ్ రాజా రాజేశ్వరిపేట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, అను అతను విజయవాడలో ని పాలిటెక్నిక్ ప్రభుత్వ కాలేజీలో డిప్లొమా మరియు ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ చదివినాడు. 1998 నుండి విజయవాడలోని లుబ్రికంట్స్ ఇంజన్ ఆయిల్ కంపెనీలో ఇంజన్ ఆయిల్ ల్యాబ్ టెక్నీషియన్ గా ఉద్యోగం చేసినాడు. ఇంజన్ ఆయిల్ తయారీలో అనుభవం వచ్చింది. సులభముగా డబ్బులు సంపాదించాలి అనుకున్నాడు . ఆ సమయంలో అతను డూప్లికేట్ ఇంజన్ ఆయిల్(నకిలీ ఇంజన్ ఆయిల్) తీసుకొచ్చి లేదా తయారుచేసి మంచిగా కంపెనీ స్టిక్కర్లు వేసి అమ్మాలని ఆలోచన వచ్చింది. షాప్ లో వాళ్లకి అమ్మితే వాళ్లు గుర్తుపడతారని అని బైకు మెకానిక్ లకు తక్కువ దరకు సరఫరా చేయాలని ఆలోచనతో కలకత్తా నుండి క్యాస్ట్రాల్, ప్రో హెూండా, హీరో, సర్వో, బజాజ్ డిటిఎస్ మొదలగు స్టిక్కర్లు, లేబుల్స్ మరియు ప్లాస్టిక్ టిన్స్ తెప్పించి విజయవాడలో దొరికే మడ్డి ఆయిల్ ఫిల్టర్ చేసే వారి వద్ద నుండి నకిలీ ఇంజన్ ఆయిల్ తక్కువ దరకు పెద్ద పెద్ద డ్రమ్ములు కొనుగోలు చేసి విజయవాడలో తన ఇంటి వద్దనే లీటర్ ప్లాస్టిక్ బాటిల్స్ లో నకిలీ ఇంజన్ ఆయిల్ నింపి టిన్ క్యాప్స్ సీల్ చేసి అతను కలకత్తా నుండి తెప్పించిన క్యాస్ట్రాల్, ప్రో హెూండా, హీరో, సర్వో, బజాజ్ డిటిఎస్ వివిధ కంపెనీల గల స్టిక్కర్లు అతికించి ఐరన్ బాక్స్ తోటి ఇస్త్రి చేసి కంపనీ బాటిల్స్ ఏవిధంగా ఉంటాయే అదే విధంగా తయారు చేసి క్యాస్ట్రాల్, ప్రో హెూండా, హీరో, సర్వో స్టికర్స్ 20 లీటర్ బాటిల్స్ కలసి ఒక కార్టన్స్ లో ప్యాక్ చేసి మరియు బజాజ్ డిటిఎస్ 10 లీటర్ బాటిల్స్ కలసి ఒక కార్టన్స్ లో ప్యాక్ షాప్స్ వాళ్ళకి అమ్మితే వారు అనుమానం వస్తుందని బైక్ మెకానిక్ లకు గుర్తుపట్టని విధంగా లీటర్ 200 రూపాయల చొప్పున అమ్ముతూ బైక్ మెకానిక్ వాళ్ళని మోసం చేస్తున్నాడు. ఆ విధంగా 2009 వరకు ఇట్టి వ్యాపారం చేసినాడు. 2007 సంవత్సరంలో విజయవాడలో తన ఇంటిలో నకిలీ ఇంజన్ ఆయిల్ బాటిల్స్ లో నింపుతుండగా విజయవాడ వన్ టౌన్ పోలీస్ వారు పట్టుబడి చేసి కేసు నమోదు చేసినారు. రెండు రోజులు విజయవాడ జైల్లో ఉన్నాడు. తర్వాత అట్టి వ్యాపారం బంద్ చేసి అగ్రిగోల్డ్ సంస్థ లోమార్కెటింగ్ ఉద్యోగం 2017 వరకు చేసినాడు. తర్వాత అగ్రిగోల్డ్ సంస్థ కంపెనీ మూసి వేయడం జరిగింది. మళ్లీ అతనికి దురాలోచన వచ్చినది. నకిలీ ఇంజన్ ఆయిల్ మళ్లీ తయారుచేసి డబ్బులు సంపాదించాలని, కలకత్తా నుండి క్యాస్ట్రాల్, ప్రో హెూండా, హీరో, సర్వో, బజాజ్ డిటిఎస్ మొదలగు స్టిక్కర్లు, లేబుల్స్ మరియు ప్లాస్టిక్ టిన్స్ తెప్పించి అనుకున్న విధముగా గత కొన్ని నెలల నుండి నేను నకిలీ ఇంజిన్ ఆయిల్ ను డ్రమ్ లలో తక్కువ రేటు కి అనగా లీటర్ కు రూ 80 /- చొప్పున విజయవాడ నుండి తీసుకొని వచ్చి ఇట్టి డ్రమ్ లో వున్నటువంటి నకిలీ ఆయిల్ లీటర్ బాటిల్స్ లో నింపి కారు లో వేసుకొని ఎక్కువ రేటు కు లీటర్ కు రూ 200 /- చొప్పున నేరేడుచర్ల, మిర్యాలగూడ బైక్ మెకానిక్ వాళ్ళకి అమ్ముతున్నాడు. అదే విధంగా ఇట్టి 6 కంపనిలకు చెందిననకిలీ ఇంజన్ ఆయిల్ 1. క్యాస్ట్రాల్ (మగ్గి బాక్స్) %-% 5 కార్టన్స్ (ఒక్కొక్క కార్టన్ లో 20 బాటిల్స్) 2. ప్రో హెూండా %-% 02 కార్టన్స్ (ఒక్కొక్క కార్టన్ లో 20 బాటిల్స్) 3. హీరో - 01 కార్టన్ (1 కార్టన్ 20 బాటిల్స్) 4.సర్వో %-% 04 కార్టన్స్ (ఒక్కొక్క కార్టన్ లో 20 బాటిల్స్) 5.క్యాస్ట్రాల్ (ఒరిజినల్ బాక్స్) %-% 7 కార్టన్స్ (ఒక్కొక్క కార్టన్ లో 20 బాటిల్స్) 6. బజాజ్ డిటిఎస్ -01 కార్టన్ (1 కార్టన్ 10 బాటిల్స్) మొత్తం 20 కార్టన్స్ బాక్స్ లను ప్యాక్ చేసుకొను కొత్త టయోటా రోమియో కారులో కార్టన్స్ వేసుకొని వెళ్తుండగా తేదీ 30.05.2025 రోజు ఉదయం సుమారు 07:00 గంటల సమయంలో రామాపురం క్రాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి సూర్యపేట్ జిల్లా సిసిఎస్ పోలీసు మరియు రూరల్ పోలీసులు సంయుక్తంగా సీసీస్ సీఐ శివ, వారి సిబ్బంది మరియు కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి మరియు సిబ్బంది వెళ్ళి పట్టుబడి చేసి ఈ క్రింది వాటిని స్వాదినం చేసినారు.
స్వాదినం చేసుకున్న సరుకు వివరాలు
14 లక్షల విలువ గల టొయోటా కారు మరియు 2 లక్షల నకిలీ ఇంజన్ ఆయిల్
1. క్యాస్ట్రాల్ (మగ్గి బాక్స్) - 10 కాటన్ (ఒక్క బాక్స్ లో 20 టిన్నులు ఉన్నవి, ఒక్క టిన్ను 1000 ఎంల్ ఉంటుంది)
2. ప్రో హెూండా - 03 కాటన్స్ (ఒక్క బాక్స్ లో 20 టిన్నులు ఉన్నవి, ఒక్క టిన్ను 1000 ఎంల్ ఉంటుంది)
3. హీరో - 02 కాటన్స్ (ఒక్క బాక్స్ లో 20 టిన్నులు ఉన్నవి, ఒక్క టిన్ను 1000 ఎంల్ ఉంటుంది)
4. సర్వో - 09 కాటన్స్ (ఒక్క బాక్స్ లో 20 టిన్నులు ఉన్నవి, ఒక్క టిన్ను 1000 ఎంల్ ఉంటుంది)
5. క్యాస్ట్రాల్ (ఒరిజినల్ బాక్స్) -18 కాటన్స్(ఒక్క బాక్స్ లో 20 టిన్నులు ఉన్నవి, ఒక్క టిన్ను 1000 %ఎశ్రీ% ఉంటుంది)
6. బజాజ్ డీటీ -08 కాటన్స్ (ఒక్క బాక్స్ లో 20 టిన్నులు ఉన్నవి, ఒక్క టిన్ను 1000 ఎంల్ ఉంటుంది)
మొత్తం -50 కాటన్స్
7. కాళీ టీన్స్ బజాజ్ - 150
8. స్టైకెర్స్ బజాజ్ %-% అన్ యూస్డ్ - 09
9. స్టైకెర్స్ బజాజ్ %-% యూస్డ్ - 06
9. కవర్ సెల్స్ - 02(200) ం పేపర్ సీల్స్ (200)
10. టిన్ కాప్స్ - 150
11. ఐరన్ బాక్స్ - 1
(మహారాష్ట్ర కంపెనీ )
స్వాధీనం చేసుకున్న 14 లక్షల విలువ గల టొయోటా కారు మరియు 2 లక్షల నకిలీ ఇంజన్ ఆయిల్ మొత్తం సుమారు రూ. 16 ,00,000/- ఇట్టి నేరస్తుడు కాకాని నాగ వేంకటేశ్వర రావు పై కేసు నమోదు చేసి పరిశోధన చేయుచున్నాము.
ఇట్టి నకిలీ ఆయిల్ వ్యాపారాన్ని బట్ట బయలు చేసి నేరస్తున్ని పట్టుకొన్న , సీసీస్ సీఐ శివ, వారి సిబ్బంది మరియు కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి మరియు సిబ్బందినీ ఎస్పీ గారు అభినందించారు.

# జూన్ 2 న తెలంగాణ భవన్ లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు




## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అన్ని జిల్లా పార్టీ కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగరేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని కేటీఆర్ పిలుపు.
పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలుఘనంగాజరుపుకోవాలని కోరిన కేటీఆర్.

**నమస్తే హైదరాబాద్ :** 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో ఉద్యమ రథసారథి కేసిఆర్ గారి సారథ్యంలోసాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో జూన్ రెండవ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదన చారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండా తోపాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాలు , మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాలలో జాతీయ పతాకంతోపాటు గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని అన్నారు.
అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు , విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని కల్వకుంట్ల తారక రామ రావు ( కేటీఆర్) గుర్తు చేశారు.
కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు.
తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతుబంధు , మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకుగర్వకారణమని అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో పాటు గత పదేళ్లపాటు సాగిన తెలంగాణ ఉజ్వల ప్రయాణంలో కేసీఆర్ గారితో కలిసి నడిచిన వారందరికీ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. మాయమాటలతో మభ్యపెట్టే ఢిల్లీ పార్టీలతో రాష్ట్ర ప్రయోజనాలు అడుగడుగునా దెబ్బతింటున్న ప్రస్తుత తరుణంలో తెలంగాణ సమాజమంతా అప్రమత్తంగా వ్యవహరించాలని కేటీఆర్ సూచించారు.

# లింగ వివక్ష అసమానతలు రూపుమాపాలి

## కిషోరీ ఈ వికాసంలో అంగన్వాడీ కార్యకర్తలు

**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం :సమాజంలో ఏళ్ల తరబడి పాతుకుపోయిన లింగ వివక్ష అసమానతలను రూపుమాపాలని అంగన్వాడీ కార్యకర్త కే లక్ష్మీ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని దేశాయిపేట సెక్టార్ పరిధిలోని బుర్రయ్య కాలనీ, అమోదగిరిపట్నం అంగన్వాడీ కేంద్రాలలో కిషోరి వికాసం వేసవి సెలవులు కార్యక్రమాలు నిర్వహించారు.అందులో భాగంగా కొన్ని సలహాలు, సూచనలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆర్థిక అంశాల నిర్వహణ పొదుపు పై విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ పి మాధవి కిషోర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల్లో అనేక ప్రాంతాల్లో సరైన అవగాహన లేక లింగ వివక్ష అసమానతలు ఉన్నాయన్నారు. వీటిని పారద్రోలాల్సిన అవసరం యువతరం పైనే ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా టి నిర్మల పలువురు కిషోర్ బాలికలు పాల్గొన్నారు








# నూతన గృహప్రవేశ కార్యక్రమం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** పోకూరి మాల్యాద్రి, మండలం లోని బడేవారిపాలెం గ్రామంలో శుక్రవారం నవులూరి వెంకటేశ్వర్లు నూతన గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను ఏం ఎల్ ఏ ఇంటూరినాగేశ్వరరావు స్వీకరించారు.

# సినిమా




## అంతమాటనేసిందేంటీ..!

డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ సినిమా స్టైల్ కు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ముఖ్యంగా యూత్ ను ఎలా ఆకట్టుకోవాలి పూరికి బాగా తెలుసు.. అందుకే ఆయన సినిమాలు యూత్ ను విపరీతంగా మెప్పిస్తుంటాయి. డైరెక్టర్ పూరిజగన్నాథ్ సినిమాలకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. ఆయన ఏ హీరోతో సినిమా చేస్తున్నాడు అనేది ప్రేక్షకులకు అనవసరం.. డైరెక్టర్ పూరి అయితే చాలు. యూత్‌ను ఆకట్టుకునే కథలు, డైలాగ్స్‌తో పూరి సినిమాలు చేస్తుంటారు. పూరి సినిమాలో హీరోల యాటిట్యూడ్ యూత్‌ను ఎక్కువగా ఆకట్టుకుంటుంటాయి. పూరి మార్క్ డైలాగ్స్ బయట ఎక్కువగా వినిపిస్తూ ఉంటాయి. అయితే కొంతకాలంగా పూరి సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. విజయ్ దేవరకొండతో చేసిన లైగర్, రామ్ తో చేసిన డబుల్ ఇస్మార్ట్ సినిమాలు ప్రేక్షకులను నిరాశపరిచాయి. ఇక ఇప్పుడు తమిళ్ స్టార్ హీరో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతితో సినిమా చేస్తున్నాడు ఈ డైనమిక్ డైరెక్టర్. ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ టబు కూడా నటిస్తుందని తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా బాలీవుడ్ అందాల భామ రాధికా ఆప్టే నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఈ సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు పూరి. ఇదిలా ఉంటే తాజాగా పూరి సినిమాలో నటిస్తున్నారా.? అని రాధికా ఆప్టేకు ప్రశ్నకు ఎదురైంది. దీనికి ఆసక్తికర సమాధానం ఇచ్చింది అందాల భామ. పూరీజగనాథ్ సినిమాలో నటిస్తున్నానని నాకు కూడా తెలీదు అంటూ ఫన్నీగా చెప్పింది ఈ ముద్దుగుమ్మ. ఇలాంటి ఊహాగానాలు తనకు ఆశ్చర్యం కలిగిస్తాయని, ఈ వార్తల గురించి తనకేమీ తెలియదని రాధికా చెప్పుకొచ్చింది. అంతే కాదు ఇలాంటి రూమర్స్ తనకు చాలా ఫన్నీగా అనిపిస్తాయని చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అలాగే ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ టబు నెగిటివ్ రోల్ లో కనిపించనుందని టాక్ వినిపిస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.



## గుండె ఆరోగ్యం నుండి చర్మ సౌందర్యం వరకు మొలకలతో ఇంకా ఎన్నో లాభాలు..!



మొలకలు కేవలం గుండెకు మాత్రమే కాదు.. శరీరంలోని ఇతర భాగాలకు కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిలో విటమిన్ %జ%, విటమిన్ %ఖ%, ఫోలేట్, ఫైబర్, ఖనిజాలు, అనేక ఎంజైమ్ లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిపి మొలకలను సూపర్ ఫుడ్ జాబితాలో చేర్చాయి. వీటిలోని ఫైబర్ శరీరంలో జీర్ణక్రియను మెరుగుపరుస్తూ ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా సహాయపడుతుంది. దీని వల్ల కడుపులో ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు సులభంగా తగ్గిపోతాయి.మొలకల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఉన్న హానికరమైన ఫ్రీ రాడికల్స్ ను తొలగించడానికి సహాయపడతాయి. ఇవి శరీరం లోపల ఉన్న కణాలను ఆరోగ్యంగా కాపాడుతూ కొత్త కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. కొల్లాజెన్ వల్ల చర్మం నిబ్బరంగా మెరుగైన రీతిలో ఉంటుంది. అందుకే మొలకలు చర్మ యవ్వనాన్ని కాపాడటానికి చాలా అవసరమైనవి.మొలకల్లో అధికంగా ఉండే విటమిన్ %జ% మన రోగనిరోధక శక్తిని బాగా పెంచుతుంది. దీని వల్ల శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు నిరోధకంగా మారుతుంది. సీజనల్ ఫ్లూ, కఫం, జలుబు వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఒక విధంగా విటమిన్ %జ% శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది.మొలకల్లో ఉండే ఫోలేట్, విటమిన్ %ఖ% మెదడు పని తీరును మెరుగుపరుస్తాయి. ఫోలేట్ మానసిక శక్తిని పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అలాగే విటమిన్ %ఖ% రక్త కణాల ద్వారా రక్త ప్రసరణకు సహాయపడటం వల్ల మెదడులో ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. వీటి కారణంగా మన మెదడు చురుకుగా, జాగ్రత్తగా పని చేస్తుంది. మొలకల్లోని పోషకాల వల్ల శరీరం ఆరోగ్యవంతంగా ఉండటమే కాక మానసిక శాంతి, శక్తి, ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పడటానికి కూడా సహకరిస్తుంది. మీ రోజువారీ ఆహారంలో మొలకలను చేర్చుకోవడం వల్ల మీరు శరీరానికి కావాల్సిన పలు ముఖ్యమైన పోషకాలను సులభంగా అందించుకోవచ్చు.

## ఇండియాలో ప్రతి ముగ్గురిలో ఒకరి ఎనర్జీ డ్రింక్ ఇదే



ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా విడుదలైన ఒక తాజా నివేదిక, భారతీయ ఆహారపు అలవాట్లు, ముఖ్యంగా దైనందిన పోషక ఎంపికలపై కీలకమైన విషయాలను వెల్లడించింది. గోద్రేజ్ జెర్సీ విడుదల చేసిన "బాటమ్స్ అప్%శౌ% ఇండియా సేస్ చీర్స్ టు మిల్క్!" నివేదిక భారతీయుల ఆహారపు అలవాట్లలో పాల ప్రాముఖ్యతను, ఆరోగ్య ప్రయోజనాలను వివరించింది. ఈ అధ్యయనం ప్రకారం, భారతదేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరు పాలను శక్తినిచ్చే పానీయంగా ఎంచుకుంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వినియోగదారులలో 28 శాతం మంది పాలను రోజూవారీ ఆహారంలో భాగంగా తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు.పోషణ, జీవనశైలికి అనుగుణంగా%శౌ

%ఈ అధ్యయనం ప్రకారం, 53% మంది వినియోగదారులు సాధారణ పాలకు బదులుగా ఫ్లేవర్డ్ పాలను తీసుకోవడానికి లేదా ఇంట్లో పాలకు సహజమైన ఫ్లేవర్లను కలపడానికి ఇష్టపడుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో పాలను ఒక సులభమైన మార్గంగా చూస్తున్నారు. 47% మంది తల్లిదండ్రులు పగటిపూట తమ పిల్లలకు పాలను అందిస్తుండగా, 40% మంది ఆడుకునేటప్పుడు వారికి పోషకాలను అందించే పానీయంగా ఉపయోగిస్తున్నారు. ఈ పరిశోధనల గురించి గోద్రేజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరి మాట్లాడుతూ%శౌ% "ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లలో పాలు ఒక ముఖ్యమైన భాగం. రుచి, రిఫ్రెష్‌మెంట్, పోషణకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, పాలు ఇప్పుడు నవతరం ఆధునిక జీవనశైలికి అనుగుణంగా మారుతున్నాయి. భారతదేశంలో ఆరోగ్య స్పృహ పెరుగుతున్న కొద్దీ, పాల వినియోగం గురించిన దృక్పథం మారుతోంది. పాలు కేవలం సంప్రదాయ ఆహారంగానే కాకుండా, ఆధునిక జీవనశైలికి అనుగుణంగా ఆవిష్కరణలను అందిస్తున్నాయి. పాలు రోజువారీ పోషక అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు. పాలతో సంపూర్ణ పోషణ అందుతుంది, ఎముకలు దృఢంగా మారతాయి, ఆరోగ్యకరమైన జీవనశైలికి పాలు అదనపు శక్తిని అందిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తూ, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం% ఈ సర్వే ఢిల్లీ, ముంబయి, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాల నుండి పాల వినియోగ ప్రాధాన్యతలు, నాణ్యతా అంచనాలపై సమాచారాన్ని సేకరించింది. ఈ అధ్యయన ఫలితాలు, పెరుగుతున్న వినియోగదారుల ఆరోగ్య సంబంధిత డిమాండ్‌లకు అనుగుణంగా పాడి పరిశ్రమ ఆవిష్కరణలను, నాణ్యతను కలిపి భవిష్యత్ వృద్ధికి కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి.

## నేను అతనికి పెద్ద ఫ్యాన్ అంటూ షాకింగ్ కామెంట్స్!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ క్వాలిఫయర్ 1లో పంజాబ్ కింగ్స్‌పై ఘన విజయం సాధించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) నాలుగోసారి ఫైనల్‌కు చేరుకుంది. ఈ విజయంతో బెంగళూరు జట్టు అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపగా, కెప్టెన్ రజత్ పాటిదార్ తన జట్టులోని ఓపెనర్ ఫిల్ సాల్ట్, స్పిన్నర్ సుయాష్ శర్మపై ప్రశంసల వర్షం కురిపించాడు. ముల్లన్‌పూర్‌లో జరిగిన మ్యాచ్‌లో %=జదీ% స్పష్టమైన ఆధిపత్యం కనబరిచింది. మొదట బౌలింగ్‌లో జోష్ హాజిల్‌వుడ్ (3/21), యష్ దయాల్ (2/26), భువనేశ్వర్ కుమార్, రొమారియో షెపర్డ్ సహా బౌలర్లు కలసి పంజాబ్ కింగ్స్‌ను కేవలం 101 పరుగులకే కట్టడి చేశారు. స్పిన్నర్ సుయాష్ శర్మ తన అద్భుత బౌలింగ్‌తో కేవలం 17 పరుగులకే మూడు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. అనంతరం బ్యాటింగ్‌లో ఓపెనర్ ఫిల్ సాల్ట్ కేవలం 27 బంతుల్లోనే అజేయంగా 56 పరుగులు చేయడం ద్వారా %=జదీ%ను కేవలం 10 ఓవర్లలో గెలుపు దిశగా నడిపించాడు.కెప్టెన్ రజత్ పాటిదార్ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ, "ఫిల్ సాల్ట్ పెద్ద ఇన్నింగ్స్ ఆడాడు. నేను అతనికి పెద్ద అభిమాని. డగౌట్‌లో ఉండి అతన్ని చూస్తుండటం ఓ ఆనందకర అనుభూతి. అలాగే సుయాష్ బౌలింగ్ చేసిన తీరు అద్భుతం. అతను స్టంప్స్‌ను టార్గెట్ చేస్తూ లైన్స్, లెన్త్ తో బౌలింగ్ చేశాడు. నేను ఎప్పుడూ అతనికి స్పష్టమైన ఆలోచనలు ఇవ్వాలనుకుంటా. కొన్ని పరుగులు ఇచ్చినా నాకు అభ్యంతరం లేదు, కానీ అతను తన పథాన్ని తెలుసుకొని బౌలింగ్ చేయడం నాకు గర్వకారణం" అని అన్నాడు. అయితే పాటిదార్ తన ప్రసంగంలో విరాట్ కోహ్లీని ప్రత్యేకంగా ప్రస్తావించకపోవడం కొంతమందిలో ఆసక్తికర చర్చకు దారి తీసింది. కోహ్లీ ఆ మ్యాచ్‌లో కేవలం 12 పరుగులు చేసి అవుటయ్యాడు, కానీ అతని ప్రస్థానం అంతేం కాదు.వాస్తవానికి, ఈ మ్యాచ్‌లో కోహ్లీ అధికారిక కెప్టెన్ కాకపోయినా 'షాడో కెప్టెన్' పాత్రను పోషించాడు. ఫీల్డింగ్ సెట్టింగులు, బౌలర్లకు సూచనలు ఇచ్చే విషయంలో అతని వ్యూహాత్మక నైపుణ్యం స్పష్టంగా కనిపించింది. ఈ సీజన్ మొత్తాన్ని గమనిస్తే కోహ్లీ ఇప్పటివరకు 614 పరుగులతో అత్యుత్తమ ఫారంలో ఉన్నాడు. వ్యాఖ్యాత నవజ్యోత్ సింగ్ సిద్ధూ కూడా "పాటిదార్ కూడా కోహ్లీ మాట వింటాడు" అని అభిప్రాయపడ్డారు. ఇది కోహ్లీ జట్టులో ఉన్న ప్రభావాన్ని, గౌరవాన్ని స్పష్టం చేస్తుంది. ఇదిలా ఉండగా, కోహ్లీని పాటిదార్ స్పష్టంగా ప్రస్తావించకపోవడం ఒకవైపు అభిమానులలో చర్చకు దారి తీసినా, మరోవైపు ఫిన్ సాల్ట్, సుయాష్ శర్మ లాంటి ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనకు న్యాయం చేసినట్లు భావించవచ్చు. ఏది ఏమైనా, ఆర్‌సిబి ఇప్పుడు ఫైనల్‌లోకి దూసుకెళ్లి తమ తొలి ఐపీఎల్ ట్రోఫీ సాధించాలని పట్టుదలతో ఉన్నది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 31-05-25 (4).pmd 8 5/31/2025, 2:29 AM